



కోరుట్లలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్, హాజరైన జనం

# జనమా.. ప్రభంజనమా..?

## ప్రతి అభ్యర్థి 70-80 వేల మెజార్టీతో గెలువడం ఖాయం

- భైంసా ప్రశాంతంగా ఉండాల్నా.. మత పిచ్చి మంటలతోటి నెత్తురు పారాల్నా..?
- రైతులకు గుదిబండలా మారిన శిస్తులను రద్దుచేసి.. రైతుబంధు, రైతు బీమా ఇస్తున్నాం
- రోడ్లు నున్నగాఉంటే తెలంగాణ.. గతుకులుగా ఉంటే మహారాష్ట్ర
- పక్క రాష్ట్రంలో కారు చీకట్లు.. ఇక్కడ 24 గంటలు కరెంటు వెలుగులు
- తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నం.1
- బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే
- ఆలోచించి ఓటు వేయండి.. ఆగమైతే.. ఐదేండ్లు గోసపడుతాం
- ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు.. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- ఆర్మూర్, ముథోల్, కోరుట్ల నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్



హాజరైన జనం



ముథోల్ అభ్యర్థి విఠల్ రెడ్డి



ఆర్మూర్ అభ్యర్థి జీవన్ రెడ్డి



ఆర్మూర్ సభకు హాజరైన జనం

ఇదే ప్రశాంత రాజ్యం ఉండాల్నా.. మళ్లీ దళారీ రాజ్యం రావాల్నా.? మత పిచ్చి మంటలతోటి నెత్తురు పారాల్నా..? తెలంగాణ ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. శుక్రవారం ఆర్మూర్ నియోజకవర్గం అభ్యర్థి జీవన్ రెడ్డి, ముథోల్ నియోజకవర్గం అభ్యర్థి విఠల్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గం అభ్యర్థి సంజయ్‌లకు మద్దతుగా నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలకు సీఎం కేసీఆర్ హాజరై ప్రసంగించారు. ''జనమా.. ప్రభంజనమా..? ఈ సభలకు వచ్చిన ప్రజలను చూస్తుంటే బీఆర్ఎస్ అభ్యర్థులు 70-80 వేల మెజార్టీతో గెలవడం ఖాయమనిపిస్తున్నది. కొందరు ఇప్పుడొచ్చి ఆపదమొక్కులు మొక్కుతారు.. అవన్నీ నమ్మకండి.. ప్రజల కోసం పనిచేసే.. నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడే వ్యక్తినే గెలిపించండి.'' బీఆర్ఎస్ హయాంలో చెరువులన్నీ బాగుచేసుకున్నాం. వాగుల మీద చెక్‌డ్యాంలు కట్టుకున్నాం.. ఈ పని కాంగ్రెస్ ఎందుకు చేయలేదు. ఆనాడు చెప్పులు లైన్లో పెట్టి.. ఎరువులు, విత్తనాలు తీసుకున్న రోజులు మర్చిపోయారా.? మోదీ మోటర్లకు మీటర్లు పెట్టాలని ఆర్డర్ చేస్తే.. పెట్టమంటే.. రూ.25 వేల కోట్ల నష్టం చేసిండు. దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే.. 50 ఉత్తరాలు రాసినా.. మనకు ఒక్కటి ఇవ్వలే.. పదేండ్ల నుంచి అడుగుతున్నాం.. 33 నవోదయ పాఠశాలలకు ఒక్కటీ ఇవ్వలే. ఇదేం వివక్ష.. ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వని బీజేపీ ఏ ముఖం పెట్టుకొని మనల్ని ఓట్లు అడుగుతుంది.? వారికి బుద్ధి చెప్పాలి. భైంసా, ముథోల్, నిర్మల్, ఆదిలాబాద్, హైదరాబాద్‌లో వందల ఏండ్ల నుంచి కలిసి బతుకుతున్నాం. వారికి తాకులాటలు పెట్టి.. మతపిచ్చి లేపి.. భైంసా అంటేనే యుద్ధమన్నట్లు చిత్రీకరించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినంక ఒక్క కర్ఫ్యూ లేదు. ఇలానే ప్రశాంతంగా ఉండాల్నా.. మత పిచ్చి మంటలతోటి నెత్తురు పారాల్నా..? మీరే ఆలోచన చేయాలి. రైతుబంధు దండగ, 24 గంటల కరెంటు వద్దన్నోళ్లను బొందపెట్టాలి. మహారాష్ట్ర బార్డర్‌కు వెళితే.. రోడ్లు నున్నగాఉంటే తెలంగాణ.. గతుకులుగా ఉంటే మహారాష్ట్ర అని అక్కడి ప్రజలే తెలుపుతున్నారు. మీ బిడ్డగా.. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా బాధ్యత ఉంది కాబట్టి చెబుతున్నా.. ఓటు వేసే ముందు మంచి, చెడు, అభ్యర్థి గుణగణాలు తెలుసుకొని విచక్షణ జ్ఞానంతో ఓటు వేయాలి. లేదంటే వచ్చే ఐదేండ్లు బాధపడాలి. రెండుసార్లు రైతు రుణాలు మాఫీ చేసినం.. ఎన్నికలు అయిపోగానే పూర్తిగా మాఫీ చేస్తాం.. అని కేసీఆర్ అన్నారు.